# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 17 నవంబరు, 2020.**

## మానవత్వానికే తలవంపులు తెస్తున్న రాష్ట్ర బిజెపి తన వైఖరిని మార్చుకోవాలి

కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో పోలీసుల దౌర్జన్యానికి అమానుషమైన అకృత్యాలకు అబ్దుల్ సలాం అనే ఒక సాధారణ కార్మికుడు తన ఇద్దరు పసిపిల్లలతో సహా మొత్తం కుటుంబం ఆత్మహత్య చేసుకోవలసి వచ్చింది. ఆత్మహత్యకు ముందు అబ్దుల్ సలాం సెల్ఫీ ద్వారా చేసిన ప్రకటన హృదయాన్ని కలచివేస్తోంది. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఈ సంఘటనను తీవ్రంగా ఖండించాయి. ఈ ఆత్మహత్యలకు కారకులైన పోలీసులను కఠినంగా శిక్షించాలని యావత్ ప్రజానీకం ముక్తకంఠంతో డిమాండ్ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు పోలీసు అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకొంది. వారికి సులభంగా బెయిల్ వచ్చింది.

ఊరంతా ఒక దారైతే ఉలిపికట్టెది మరొక దారి అన్నట్లుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ ఘటనకు కూడా మతం రంగు పులిమి పోలీసు అకృత్యాలను బలపర్చడం దురదృష్టకరం. పోలీసుల దౌర్జన్యానికి ఒక సామాన్య కుటుంబం బలైతే ప్రజల తరపున నిలిచి న్యాయం కొరకు నిలవాల్సిన బాధ్యతను మరిచి పోలీసుల దుర్మార్గాన్ని సమర్థిస్తూ సోము వీర్రాజు గారు చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. మానవత్వాన్ని కప్పెట్టి మతోన్మాద రంగు పులమడం గర్హనీయం. సిగ్గుచేటు.

అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు కారకులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకుని తీవ్రంగా శిక్షించడం ప్రభుత్వం బాధ్యత. తూతూ మంత్రం చర్యలతో ప్రజలను సంతృప్తి పరచడం సాధ్యం కాదు. ముద్దాయిలైన ఇద్దరు పోలీసు అధికారుల బెయిల్‌ను రద్దు చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయాలి. దోషులు తప్పించుకోకుండా ఉన్నత స్థాయి దర్యాప్తు బృందాన్ని నియమించాలి. అబ్దుల్ సలాంపై తప్పుడు కేసు బనాయించిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసుల వేధింపులు, దౌర్జన్యాలను అదుపు చేసి దళితులు, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలకు మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి